




# కరపత్రం

SINCE 2014


శుక్రవారం జూన్ 6 2025 | సంపుటి :0 | సంచిక :232 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## ప్రకృతిని కాపాడుకుంటేనే మనుగడ



**అదే మనలను కాపాడుతుంది**
**పర్యావరణ పరిరక్షణకు**
**ప్రజలంతా ముందుకు రావాలి**
**సిఎం రేవంత్ రెడ్డి పిలుపు**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కార్యాలయం తరపున ఒక ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే, అదే మనల్ని కాపాడుతుందని సీఎం స్పష్టంగా తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణగా ఉన్న నేపథ్యంలో, ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించే దిశగా కృషి చేయాలని, దానికి సంబంధించి ప్రతిజ్ఞ చేయాలని సీఎం కోరారు. సహజ వనరుల సంరక్షణకు ప్రతిసారీ ప్రభుత్వం కట్టు-బడి ఉంటుందని, రాబోయే తరాల కోసం ఈ వనరులను నిలుపుదల చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా ఓ ప్రకటనను విడుదల చేశారు. చెట్లను పెంచాలి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. మన ఆరోగ్యం కోసం కాదు, మన భవిష్యత్ తరాల భద్రత కోసమూ పర్యావరణాన్ని కాపాడాలని అంటూ ఆమె పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న వేళ, రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వన మహోత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గత ఏడాది అనుభవాల నేపథ్యంలో, ఈసారి మరింత విస్తృతంగా చెట్ల నాటే కార్యక్రమాలను చేపట్టేందుకు మంత్రి సురేఖ అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.






కరోనా.. కరోనా.. చాలా మంది లైట్ తీసుకుంటున్నారు. కరోనా వస్తే ఏమౌతుందిలే.. ఇప్పటికే రెండు సార్లు చూశాం అంటున్నారు. పరిస్థితి అంత ఈజీగా.. లైట్ తీసుకునే విధంగా ఏమీ లేదని.. దేశ వ్యాప్తంగా నమోదు అవుతున్న కేసులు స్పష్టం చేస్తున్నాయి. 2025, జూన్ 5వ తేదీ నాటికి దేశంలో 5 వేల కేసులు నమోదు అయితే.. అందులో వెయ్యి 200 వందల కేసులు.. జూన్ 4వ తేదీ ఒక్క రోజే నమోదు అయ్యాయి. ఈ డేటా అంతా ఇలా ఉంటే.. ఏపీ రాష్ట్రం విశాఖపట్నంలో నమోదైన కరోనా కేసు కలకలం రేపుతోంది.

విశాఖపట్నంకు చెందిన 14 ఏళ్ల బాలికకు కరోనా ఎటాక్ అయ్యింది. ఇది కొత్త వైరస్ అయిన ఒమిక్రాన్ వేరియంట్ అని నిర్ధారించారు డాక్టర్లు. బాలికను కేజీహెచ్ ఆస్పత్రిలోని ప్రత్యేక వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు.

మిగతాది 2లో




- 10న అమెరికా నుంచి హైదరాబాద్‌కు కేటీఆర్
- 11న కేసీఆర్ ను విచారించనున్న కాళేశ్వరం కమిషన్
- నోటీసులపై ఫాంహౌస్ లో ప్రిపేర్ అవుతున్న కేసీఆర్
- జాగృతి విస్తరణ పనుల్లో ఎమ్మెల్సీ కవిత బిజీ
- కవితకు షోకాజ్ నోటీసులిస్తారంటూ మీడియాకు లీకులు

మిగతాది 2లో

# నిధుల సమీకరణపై దృష్టి పెట్టాలె

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- అందుకోసం ప్రత్యేక అధికారిని నియమించండి
- పురోగతిపై వచ్చే వారం మళ్లీ సమీక్ష
- రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో భట్టి

హైదరాబాద్: నిధుల సమీకరణపై అధికారులు తీవ్రంగా దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెవెన్యూ రిసోర్స్ మొబిలైజేషన్ కు సంబంధించి వివిధ శాఖల ఉన్నతాధికారులు చెప్పిన అంశాలు, వాటి పురోగతిని నిరంతరం పరిశీలించడానికి ఆర్థిక శాఖలో ప్రత్యేక అధికారిని నిర్మించాలని ఆదేశించారు. తన అధ్యక్షతన ఇవాళ సచివాలయంలో జరిగిన రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో శాఖల వారీగా అంశాలను ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు.



మిగతాది 2లో

## బెంగళూరు తొక్కిసలాట ఘటన.. ఆర్సీబీ, కేఎస్‌సీఏపై కేసు నమోదు

» ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11మంది మృతి చెందిన ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది



మిగతాది 2లో

### మాగంటి గోపీనాథ్ కోలుకుంటున్నారు: ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్



» గుండె సంబంధిత సమస్యతో గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కోలుకుంటున్నారని భారాస ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తెలిపారు.

2లో




మిగతాది 2లో

## కొరియా నేతకు పెను సవాళ్లు



ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై నియంతృత్వం ప్రతిష్ఠించటానికి ప్రయత్నించిన మితవాద పక్ష నాయకుడు, మాజీ అధ్యక్షుడు యూన్ సెక్–యోల్‌కు దక్షిణ కొరియా ప్రజానీకం తగిన బుద్ధి చెప్పారు. భవిష్యత్తులో ఏ నాయకుడూ నియంత పోకడలకు పోకుండా మంగళవారం జరిగిన ఎన్నికల్లో గట్టి గుణపాఠం నేర్పారు. ఇటీవలి దశాబ్దాల్లో కనీవినీ ఎరుగని భారీ మెజారిటీ కట్టబెట్టి మధ్యేవాద వామపక్షమైన డెమాక్రటిక్ పార్టీని అందలం ఎక్కించారు. ఆ పార్టీ అభ్యర్థి లీ జే మ్యూంగ్ బుధవారం అధ్యక్షుడిగా ప్రమాణం చేశాక చెప్పినట్టు దక్షిణ కొరియా ఆర్థికంగా గడ్డుస్థితిలో వుంది.ఇందుకు యోల్ అస్తవ్యస్త పాలన కారణం. దీన్ని కప్పిపుచ్చుకోవటానికే ఆయన నిరుడు డిసెంబర్‌లో ఒక చీకటిరాత్రిలో ఆత్యయిక స్థితిని ప్రకటించి, సైనిక పాలన విధించారు. తనకెదురులేకుండా చేసుకోవటానికి మ్యూంగ్‌పై ముందే దేశద్రోహంతోసహా రకరకాల ఆరోపణ లతో కేసులు రూపొందించారు. కానీ ఆ నిశిరాత్రి వేళే దేశమంతా రోడ్లపైకి రావటంతో ఆ ప్రయత్నం బెడిసికొట్టింది.రాత్రికి రాత్రి విధించిన సైనిక పాలనను తెల్లారుజామukే తొలగించక తప్పలేదు. ఆ ప్రహసనానికి తెగించకపోతే యోల్ 2027 వరకూ అధికారం చలాయించేవారు. యోల్ తన చేష్టలకు చెప్పిన కారణాలు చిత్రమైనవి. పొరుగునున్న శత్రుదేశం ఉత్తరకొరియాకు చెందిన కమ్యూనిస్టు పాలకులతో విపక్షాలు కుమ్మక్కయి, దేశాన్ని అస్థిరపరచాలని చూస్తున్నాయన్నది ఆయన ఆరోపణ. అయితే ఆయన్ను, ఆ పార్టీనీ మెజారిటీ జనం కొత్త అధ్యక్షుడు మ్యూంగ్ ముందున్న సవాళు తక్కువేమీ కాదు. అంతర్గతంగా దేశం కుడి, ఎడమలుగా చీలిపోవటం, ఆర్థికవ్యవస్థ కుంగుబాటులో ఉండటం, జనాభాలో యువత శాతమే తక్కువనుకుంటే వారికి కూడా ఉపాధి కల్పించే స్థితి లేకపోవటం వంటివి ఆయన దక్షతను పరీక్షించబోతున్నాయి. మరోపక్క అంతర్జాతీయంగా పరిస్థితులు తారుమారయ్యాయి.దక్షిణ కొరియాకు ఆది నుంచీ అన్నివిధాలా బాసటగా వున్న ఏకైక దేశం అమెరికా. కానీ మ్యూంగ్ ఆ మధ్య చెప్పినట్టు అక్కడ మొన్న జనవరిలో డోనాల్డ్ ట్రంప్ పీఠం ఎక్కాక అంతర్జాతీయంగా 'ఆటవిక పాలన' నడుస్తోంది. స్వపర భేదం లేకుండా అందరిపైనా సుంకాల భారం మోపేందుకు ఆయన తహతహ లాడుతున్నారు. తమ సైన్యం రక్షణ కోరుకునే దేశాలు అందుకు భారీయెత్తున డబ్బు చెల్లించాలంటున్నారు.దక్షిణ కొరియాలో అమెరికా సైన్యం గణనీయంగానే ఉంది. అంతమాత్రాన మ్యూంగ్ ఆ దేశానికి దాసోహం అనే స్థితి ఉండకపోవచ్చు. అలాగే గతాన్ని మరిచి జపాన్‌తో సాన్నిహిత్యం పాటించాలన్న అమెరికా సలహాను యోల్ శిరసా వహించిన మాదిరిగా మ్యూంగ్ అంగీకరించక పోవచ్చు. డెమాక్రటిక్ పార్టీ మొదటి నుంచీ జపాన్ తన తప్పులు అంగీకరించి వలసపాలనలో కొరియా వాసులపై సాగించిన దుష్కృత్యాలకు క్షమాపణ చెప్పాలని, అందుకు మూల్యం చెల్లించా లని డిమాండు చేస్తోంది.ఆర్థికవ్యవస్థ బాగుకు చైనా సహాయం స్వీకరించాలని మ్యూంగ్ అనుకుంటున్నా అమెరికాతో స్నేహానికి అది అవరోధం అవుతుంది. మితవాదులు మొదటి నుంచీ దీన్నే ప్రచారం చేస్తూ వచ్చారు. ప్రాంతీయ భద్రతలో భాగంగా అమెరికా, జపాన్‌లతో సాన్నిహిత్యం కొనసాగుతుందని డెమాక్రటిక్ పార్టీ ఆ మధ్య ప్రకటించింది. చైనా, ఉత్తర కొరియాలతో వచ్చిన విభేదాల పరిష్కారానికి కృషి చేస్తానని మ్యూంగ్ తాజాగా తెలిపారు. కానీ ఆచరణలో అదెంత వరకూ సాధ్యమన్నది చూడాల్సి ఉంది.మొత్తానికి గత అధ్యక్షులెవరికీ లేనంత బలం ఆయనకు సమకూడింది. చట్టసభలో సైతం ఆయన పార్టీదే పైచేయి. దీన్ని ఆయన ఎలా ఉపయోగిస్తారన్నదే అందరిలోనూ ఉన్న సంశయం. ఎందుకంటే ఇంతవరకూ కొత్త అధ్యక్షుడు రాగానే గత అధ్యక్షుడిపై రకరకాల ఆరోపణలతో కేసులు పెట్టడం రివాజుగా మారింది. అయితే దేశాన్ని నియంతృత్వంలోకి నెట్టాలని చూసి యోల్ తన గొయ్యి తానే తవ్వుకున్నారు. ఆయనకు గుదిబండగా మారటానికి ఆ కేసు ఒక్కటీ చాలు.'యుద్ధంలో విజయం సాధించటం చాలా ముఖ్యమే. కానీ అసలు యుద్ధం లేకుండానే విజయం సాధించటం అంతకన్నా ఎన్నో రెట్లు కీలకమైనది' అని మ్యూంగ్ ఇటీవల ప్రకటించారు. చైనా, ఉత్తర కొరియాల విషయంలో దీన్ని ప్రయోగించే అవకాశం ఎటూ ఉంది. కానీ అంతర్గత వ్యవ హారాల్లో కూడా ఈ నీతి పాటిస్తారా? దేశంలో అందరూ ఆసక్తిగా ఎదురుచూసేది దాని గురించే!ఎందుకంటే గతంలో జాతీయవాదం పేరిట యోల్ విద్వేషాలు రెచ్చగొట్టారు. ఉత్తర కొరియాతో ఏదో ప్రమాదం ముంచుకొస్తున్నదన్న అభిప్రాయం కలగజేశారు. దానికితోడు ఫెమినిస్టులపై ఆయన ద్వేషం అవధులు దాటింది. దేశ ఆర్థికవ్యవస్థ పతనానికి కూడా వారే కారకులన్న స్థాయిలో యోల్ ప్రచారం చేశారు. అదెంతగా పనిచేసిందంటే ఆ విషయంలో ఏం మాట్లాడితే ఏమవుతుందోనన్న భయంతో డెమాక్రటిక్ పార్టీ మౌనం వహించింది.కానీ దేశంలో హింసాత్మక ఘటనల్లో అత్యధిక బాధితులు మహిళలు. లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు, వివక్ష ఏమేరకు తగ్గినా వారు సంతోషిస్తారు. యువతకు ఉపాధి, పడిపోయిన జననాల రేటును పట్టా లెక్కించటం కూడా పరిష్కరించాల్సిన సమస్యలే. ఇక పింఛన్లు తీసుకునేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. 80,000 కోట్ల డాలర్ల పింఛన్ నిధి క్రమేపీ ఆవిరవుతున్న దశలో ఉత్పాదకత పెంచి ఖజానా కళకళ లాడేలా చేయటం ఎలా అన్నది అంతుబట్టడం లేదు. ముందు సుస్థిరత సాధించి, ఈ సమస్యలపై దృష్టి సారిస్తే తప్ప మ్యూంగ్ తనకొచ్చిన జనాదరణను నిలబెట్టుకోవటం అంత సులభమేమీ కాదు!

## బెంగళూరు తొక్కిసలాట ఘటన.. ఆర్సీబీ, కేఎస్‌సీఏపై కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి

బెంగళూరు: ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరు లోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11మంది మృతి చెందిన ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనపై సమాచార హక్కు కార్యకర్త స్నేహమయి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై కబ్బన్ పార్క్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆర్సీబీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్(కేఎస్‌సీఏ) సహా తొక్కిసలాటతో సంబంధం ఉన్న పలువురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నేరపూరిత నిర్లక్ష్యం కేసులో ఈ సంస్థలను నిందితులుగా పేర్కొని భారతీయ న్యాయ సంహితలోని ఐదు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.

### కేసు విచారణ సీఐడీ చేతికి..!

మరోవైపు, ఈ కేసు దర్యాప్తును సీఐడీకి బదిలీ చేస్తున్నట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు కోర్టుకు ఇచ్చిన స్టేటస్ రిపోర్టులో ఈ విషయాన్ని ప్రభుత్వం పేర్కొంది. సీఐడీకి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈ కేసును దర్యాప్తు చేస్తుందని తెలిపింది. తదుపరి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు చేయాలన్న ఆదేశాలతో పాటు ఎఫ్ఐఆర్ కాపీని సీఐడీకి అప్పగించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఈ విషాద ఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరుపుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తొక్కిసలాటకు కారణాలేంటి? తలెత్తిన లోపాలు, జవాబుదారీతనం వంటి అంశాలను పరిశీలించేందుకు డిప్యూటీ కమిషనర్, బెంగళూరు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ 15 రోజుల్లోగా విచారణ చేస్తారని ప్రభుత్వం తెలిపింది.

స్టేడియం వద్ద 2.5లక్షల మంది ప్రజలు గుమిగూడారని, బెంగళూరు నగర పోలీసుల నుంచి 1380 మంది సిబ్బంది, 13 కేఎస్ఆర్పీ ప్లాటూన్లు (325మంది సిబ్బంది)ని మోహరించి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. కానీ, జనం భారీగా తరలిరావడంతో పలు గేట్ల వద్ద తొక్కిసలాట జరిగి 11మంది మృతిచెందగా.. 56మంది గాయపడ్డారని తెలిపింది. 1, 6, 7, 17-21 గేట్ల వద్ద ప్రాణనష్టం జరిగినట్లు పేర్కొంది. వైద్య సహాయం వెంటనే అందించామని.. క్షతగాత్రుల్లో 50మంది అవుట్ పేషెంట్లుగా చికిత్స పొందగా, మరో ఆరుగురికి ఇంకా చికిత్స కొనసాగుతున్నట్లు పేర్కొంది.

స్టేడియం వద్ద పోలీస్ సిబ్బందితో పాటు మూడు అగ్నిమాపక వాహనాలు, రెండు అంబులెన్స్‌లు, రెండు డి-శ్వాట్ యూనిట్లు, ఒక నీటి ట్యాంకర్, కమాండ్ కంట్రోల్ వాహనం మోహరించినట్లు ప్రభుత్వం తెలిపింది. మృతుల కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం క్షతగాత్రులకు వైద్య ఖర్చులన్నింటినీ భరించినట్లు తెలిపింది. అలాగే, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ సైతం మృతులకు రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇస్తామని హామీ ఇచ్చింది.

## హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంగా వనమనోహత్సవం

**- 2.60 లక్షల మొక్కలు నాటాలన్న సంకల్పం**
**- పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీలో కలెక్టర్**

హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఈ ఏడాది వనమనోహత్సవం సందర్భంగా 2.60 లక్షల మొక్కలు నాటాలన్న సంకల్పంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, పచ్చదనంతో కళకళలాడుతూ జిల్లాకు బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకొచ్చేందుకు కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నగరంలోని సత్యనారాయణపురంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని గురువారం కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందన్నారు. మారుతున్న వాతావరణ మార్పులతో పాటు సంప్రదాయ ఇంధన వనరులను అవసరానికి మించి వినియోగిస్తుండటం వల్ల విపరీతమైన కాలుష్యం ఏర్పడి ఎన్నో అనర్థాలకు దారితీస్తోంద న్నారు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలకు కారణం వాతావరణంలో సమతుల్యత దెబ్బతినడమేనన్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలంటే మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడ మేనన్నారు. ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షిస్తే చాలని.. దేశం పచ్చదనంతో విరాజిల్లుతుందన్నారు. జిల్లాలో ఈ ఏడాది వనమహోత్సవంలో 2 లక్షల 60 వేల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్దేశిరచు కున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా చేపట్టే కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. పట్టణాల్లో సాధ్యమైనంత మేరకు మొక్కలు నాటి సంరక్షించాల్సిన అవసరముందన్నారు. భూమిపైనే కాక భవనాలపై మిద్దెతోటలను పెంచినట్లయితే నగరాన్ని కాలుష్యం కోరలు నుంచి కాపాడు కోగలుగుతామన్నారు. మొక్కలు నాటి సంరక్షించేందుకు ముందుకు వచ్చే ప్రతిఒక్కరికీ అవసరమైన మొక్కలను అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందన్నారు. ర్యాలీలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ పి.శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, సేఫ్ ఎన్విరాన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వెలగపూడి వెంకటేశ్వరరావు, వన్ ఎర్త్‌వన్ లైఫ్ ప్రతినిధి ఏలూరి లీలా కుమారి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విద్యార్థినులు తదితరులు హాజరయ్యారు.

## వియత్నాంలో వేగంగా బైకు నడుపుతూ గోడకు ఢీ

**- ప్రమాదంలో ఆసిఫాబాద్ మెడికల్ విద్యార్థి మృతి**
**- విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే**

వియత్నాంలోని కాన్ థో నగరంలో జరిగిన ఓ ప్రమాదంలో తెలంగాణకు చెందిన విద్యార్థి మృతిచెందాడు. మృతుడిని కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన అర్షిద్ అశ్రిత్‌గా అక్కడి అధికారులు గుర్తించారు. అర్షిద్ అక్కడ ఎంబీబీఎస్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం జరిగిన ఈ ప్రమాదంలో అర్షిద్ నడిపిన బైకు వేగంగా రావడంతో అది అదుపుతప్పి గోడను ఢీకొట్టింది. ఈ ప్రమాద సమయంలో అతనితోపాటు ఉన్న అతని స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. బైక్ వేగంగా వెళుతుందని, అదుపుతప్పి నేరుగా గోడను ఢీకొనడంతో ఇద్దరూ పైకి ఎగిరిపడిన దృశ్యాలు దగ్గరలోని సిసిటివీ కెమెరాలో రికార్డయ్యాయి. ఇందుకు సంబంధించి వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. ఈ వీడియోలో మొదట ఓ ప్రశాంతంగా ఉన్న వీధి కనిపిస్తుంది. అలా ఉన్న సమయంలో రోడ్డుపై వేగంగా వచ్చిన ఓ బైకు గోడను చాలా గట్టిగా గుద్దుతుంది. ఢీకొట్టే వేగం ఎంతగా ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే, ఢీ కొట్టిన తర్వాత ఇద్దరూ గాల్లోకి ఎగిరిపోతూ కనిపించారు. ఇకపోతే మృతి చెందిన అర్షిద్ తల్లిదండ్రులు అర్జున్, ప్రతిమలు ఆసిఫాబాద్‌లో బట్టల వ్యాపారం నిర్వహిస్తున్నారు.

## నిధుల సమీకరణపై దృష్టి పెట్టాలె: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి

రెవెన్యూ రిసోర్స్ మొబలైజేషన్ సమావేశం ప్రతివారం జరుగుతుందని, తాజా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

గురువారం జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి ప్రగతిని వచ్చేవారం సమావేశంలో అంశాల వారీగా సమీక్షిస్తామన్నారు. సబ్ కమిటీ సభ్యుడు జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## విశాఖలో 14 ఏళ్ల బాలికకు.. కరోనా కొత్త వైరస్ ఒమిక్రాన్ ఎటాక్ అయ్యింది..!

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే ఒమిక్రాన్ వేరియంట్ కరోనా వైరస్ కింద మూడు కేసులు వచ్చాయని కూడా కేజీహెచ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ శివానంద ప్రకటించారు.

విశాఖపట్నంలో 14 ఏళ్ల బాలికకు కరోనా ఒమిక్రాన్ వేరియంట్ వైరస్ ఎటాక్ కావటం.. ఇప్పటికే మూడు కేసులు నమోదు కావటం కలకలం రేపుతోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని.. జలుబు, దగ్గు, జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయొద్దని సూచిస్తున్నారు విశాఖపట్నం డాక్టర్లు. కరోనా అనుమానం ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని.. ఇంట్లో ఉండే ట్యాబ్లెట్లు తీసుకోవద్దని.. మెడికల్ షాపు వాళ్లు ఇచ్చే మందులతో తగ్గిపోతుందనే ఉద్దేశంతో అశ్రద్ధ వహించొద్దని హెచ్చరిస్తున్నారు వైజాగ్ డాక్టర్లు.

## దయ్యాలు.. కోవర్టుల పంచాది పెండింగ్ ! ఈ నెల 11 తర్వాతే.. ఆ ముగ్గురి ఇష్యూపై క్లారిటీ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపిన అన్నా చెల్లెళ్ల గొడవకు శుభం కార్డు పడేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉంది. బీఆర్ఎస్ పార్టీలో దయ్యాలున్నాయని, కేసీఆర్ దేవుడని ఎమ్మెల్సీ కవిత కామెంట్ చేసిన విషయం తెలిసిందే. మరుసటి రోజు కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తమ పార్టీలో రేవంత్ రెడ్డి కోవర్టులున్నారంటూ వ్యాఖ్యానించారు. మరుసటి రోజు కేసీఆర్ అమెరికా వెళ్లిపోయారు. తర్వాత ఎమ్మెల్సీ కవిత మీడియాతో చిట్ చాట్ సందర్భంగా కేటీఆర్, హరీశ్ రావు టార్గెట్ గా అనేక అంశాలను ప్రస్తావించారు. అంతటితో ఆగక ట్విట్టర్ లో పోస్టులు పెట్టడం కాదు రోడ్డుపైకి వచ్చి పోరాటాలు చేయాలంటూ పరోక్షంగా కేటీఆర్ ను ఉద్దేశించి కామెంట్లు చేశారు.

కేసీఆర్ కు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంపై ఫైర్ అయ్యారు. ఊరూరా ఆందోళనలు జరగాల్సిన సందర్భాన్నీ పక్కన పెట్టారంటూ విమర్శలు చేశారు. ఆ తర్వాత సింగరేణి జాగృతి పేరుతో కమిటీ వేశారు. అనుబంధ సంఘాలకు కన్వీనర్లను నియమిస్తూ తన సొంత సంస్థను బలోపేతం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. నిన్న ఇందిరా పార్కు వద్ద భారత జాగృతి ఆధ్వర్యంలో కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ధర్నాకు దిగారు.

### బీఆర్ఎస్ నేతలు దూరం

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నాకు బీఆర్ఎస్ నేతలు దూరంగా ఉన్నారు. కేవలం జాగృతి కార్యకర్తలు మాత్రమే ఈ ఆందోళనలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలు కవిత శిబిరంలోకి వెళ్లకుండా కట్టడి చేస్తున్నారా..? అన్న టాక్ కూడా వచ్చింది. కేసీఆర్?కు నోటీసులు ఇవ్వడంపై ధర్నా జరుగుతోందని, కనీసం కాజ్ కోసమైనా వెళ్లాల్సిందనే వాదన కూడా ఉంది. ఏది ఏమైనా బీఆర్ఎస్?లో నిశ్శబ్ధ వాతావరణం రాజ్యమేలుతోంది.

### కవితపై సోషల్ వార్

ఎమ్మెల్సీ కవితపై సోషల్ మీడియాలో వార్ కొనసాగుతోంది. పార్టీకి, కేటీఆర్?కు సపోర్టుగా నిలిచే సోషల్ మీడియా హ్యాండిల్స్ నుంచి ఆమె మీద పరోక్షంగా దాడి జరుగుతూనే ఉంది. కొందరు నేతలు కవితను విమర్శించడమే పనిగా పోస్టులు పెడుతున్నారు. మొన్నటి వరకు కవితను వెన్నంటి ఉన్న వారు కూడా ఏకంగా వ్యతిరేక పోస్టులు పెడుతుండటంతో పరిస్థితి గందరగోళంగా మారింది. నెటిజన్లను ఆందోళనకు గురి చేస్తోంది.

## పొద్దున ఎండలు.. సాయంత్రానికి మారిన వెదర్..హైదరాబాద్‌లో వర్షం..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ సిటీలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది.గురువారం (జూన్ 5) ఉదయం నుంచి ఎండలతో ఉక్కపోత, వేడిమికి ఇబ్బంది పడ్డ నగర వాసులకు సాయంత్రానికి ఉపశమనం లభించింది. గురువారం సాయంత్రం సిటీలోని కుత్బుల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో వానపడింది.

కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, సుచిత్ర, కొంపల్లి, గండిమైసమ్మ, సూరారం, చింతల్, గాజుల రామారం ప్రాంతాల్తో మోస్తరు నుంచి తేలిక పాటి వర్షం కురిసింది. దీంతో ఉదయం నుంచి ఎండలతో సతమతమయిన ప్రజలకు ఆయా ప్రాంతాల్లో ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంలో రిలాక్స్ అయ్యారు. రాబోయే రెండు రోజులు కూడా ఇదే సిటీతోపాటు శివారు ప్రాంతాల్లో కూడా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## మాగంటి గోపీనాథ్ కోలుకుంటున్నారు: ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: గుండె సంబంధిత సమస్యతో గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కోలుకుంటున్నారని భారాస ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తెలిపారు. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, ముఠాగోపాల్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌తో పాటు పలువురు భారాస నేతలు ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.

అనంతరం దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడుతూ.. గోపీనాథ్ వైద్యానికి స్పందిస్తున్నారని తెలిపారు. ఇటీవల బోరబండకు చెందిన భారాస మైనార్టీ విభాగం నాయకుడు మహ్మద్ సర్దార్ ఆత్మహత్య ఘటనతో మాగంటి ఒత్తిడికి గురయ్యారన్నారు. 48గంటల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచారని వివరించారు. మాగంటి గోపీనాథ్‌కు సీనియర్ వైద్యులు చికిత్స అందిస్తున్నారని, క్షేమంగా బయటికొస్తారనే విశ్వాసం ఉందన్నారు. 48 గంటల తర్వాత వైద్యులు హెల్త్ బులిటెన్ విడుదల చేస్తారని తెలిపారు.

# జగిత్యాలలో CPI జిల్లా మహాసభ

# కోరుట్ల నుండి తరలనున్న పార్టీ శ్రేణులు




**కరపత్రం కోరుట్ల టౌన్**

భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా 4 వ మహాసభ ఈ నెల జూన్ 13 వ తేదీన జగిత్యాల లో జరగబోతున్నది. ఈ మహాసభల సందర్భంగా కోరుట్లలో సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు. బుధవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ ప్రచార రథంతో కోరుట్లలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నేతలు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఈనెల 13న జిల్లా మహాసభలు జరుగుతున్న సందర్భంగా కోరుట్ల పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ర్యాలీకి, బహిరంగ సభకు ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఈ మహాసభలలో దేశంలో, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన ఈ మహాసభలలో చర్చించి, తీర్మానాలు చేస్తామని ప్రచారం నిర్వహించారు.

కార్మికుల, ఉద్యోగుల హక్కుల కోసం చర్చలు జరిపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపడుతున్న సిపిఐ పార్టీ తగిన కార్యక్రమాలు తీసుకుంటుందని అన్నారు. ఈ మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీ కూనంనేని సాంబశివరావు హాజరవుతున్నారని, కావున కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**- ప్రచార రథంతో కోరుట్ల లో సీపీఐ ప్రచారం**





ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు తో పాటు మునుగోరి హనుమంతు, వెన్న మహేష్ ,ఏ.రాధ, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు. కోరుట్లలో సిపిఐ పార్టీకి ఉద్యమాల చరిత్ర ఉన్నదని, పార్టీ పట్ల ప్రజల్లో విశేష స్పందన కనిపిస్తున్నదని సుతారి రాములు, చెన్న విశ్వనాథం కరపత్రం తో అన్నారు. స్వర్గీయ శ్రీ సి.ప్రభాకర్, కడకుంట్ల గంగారాం తో పాటు ఎందరో కామ్రేడ్లు పార్టీ నిర్మాణానికి విశేష కృషి చేశారని, నేటి తరం సీపీఐ పార్టీ కార్యకర్తలు కూడా అదే స్ఫూర్తితో పార్టీ నిర్మాణానికి అలుపెరుగని కృషి చేస్తున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల పార్టీ సిపిఐ తో ప్రజలు కలిసి నడవాలని నాయకులు కోరారు.

# లీగల్ సర్వీస్ అథారిటీ కరపత్రాలను ఆవిష్కరించిన పట్టణ సీఐ




**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూన్ 5**

బాన్సువాడ పట్టణంలోని సీఐ కార్యాలయంలో గురువారం మండల లీగల్ సర్వీస్ అథారిటీ నిర్వహణ కరపత్రాలను పట్టణ సీఐ మండల అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రం ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ప్రజలు కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని డబ్బును వృధా చేసుకోవద్దని, కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రం ద్వారా ఉచితంగా సేవలు అందించబడతాయని, ఉచిత సేవలు అందిస్తున్న వాలంటీర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యాల సంతోష్, రామకృష్ణారెడ్డి, అహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో మహిళ మృతి



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**



నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లో కరెంట్ హీటర్ షాక్ తగిలి మహిళ మృతి చెందింది. ఈ సంఘటన గురువారం ఉదయం జరిగింది. నిర్మల్ జిల్లా లోక్రం మండలం పుస్పూర్ తాండకు చెందిన వీణాబాయి రాథోడ్ దంపతులు 5 సంవత్సరాలుగా నిజామాబాద్ లో ఉంటూ కూలీ పనులు చేసుకుని జీవిస్తున్నారు. గురువారం ఉదయం వీణాబాయి ప్లాస్టిక్ బకెట్ లో హీటర్ ను పెట్టి నీళ్ళు వేడి చేసింది. అయితే నీళ్ళు వేడి అయిన తర్వాత కరెంట్ స్వీచ్ ఆఫ్ చేయకుండానే హీటర్ ముట్టుకోవడంతో కరెంట్ షాక్ తగిలి గాయపడింది. ఆమెను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు 4వ టౌన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఈ ఏడాది నుండే తరగతుల నిర్వహణ

**- రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా...**

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

ఆయా జిల్లాలకు కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రస్తుత (2025-2026) విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా సూచించారు. పాఠశాల విద్యా శాఖ సంచాలకులు నర్సింహారెడ్డితో కలిసి గురువారం ఆమె ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా మాట్లాడుతూ, జవహర్ నవోదయ విద్యాలయాలకు శాశ్వత ప్రాతిపదికన భవన నిర్మాణాల కోసం అనుకూలమైన స్థలాన్ని గుర్తించాలని





కలెక్టర్లకు సూచించారు. ఇప్పటికే స్థల నిర్ధారణ పూర్తయిన జిల్లాలలో నవోదయ విద్యాలయాల భవన నిర్మాణాలకు చొరవ చూపాలన్నారు. శాశ్వత భవనాలు సమకూరే వరకు అందుబాటులో ఉన్న తాత్కాలిక భవనాల్లో ఈ విద్యా సంవత్సరం నుండే తరగతులు నిర్వహించాలని సూచించారు. తరగతి గదులు, నీటి వసతి, టాయిలెట్స్ వంటి కనీస సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. చిన్నచిన్న మరమ్మతులు, ఫర్నీచర్ వంటి వాటి కోసం ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

11

# విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించండి




**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం...**

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి అశోక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభం అవుతున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మంచినీటి సౌకర్యం, యూనిఫామ్స్, విద్యార్థులకు సరిపడా బాల, బాలికలకు బాత్రూమ్స్, క్లాస్ రూమ్ లో ఫ్యాన్, శిథిల వ్యవస్థలో ఉన్నటువంటి పాఠశాలకు నూతన భవనం నిర్మించి అదే విధంగా మరమ్మత్తులు చేయించాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కారం చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా సహాయ కార్యదర్శి కుశాల్, నాయకులు మహేష్ పాల్గొన్నారు.

# ఎంపీ లాడ్స్ ప్రొసీడింగ్స్ జారీ ఇక నుంచి ఎంపీ అరవింద్ కే

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

ఎంపీ లాడ్స్ ప్రొసీడింగ్స్ జారీ ఇక నుంచి ఎంపీ అరవింద్ కే జారీ చేయనున్నారు. కోవిడ్ కాలం మినహా మిగిలిన అన్ని సమయాల్లో ఐదు కోట్ల నిధులను ప్రతి నియోజకవర్గానికి చేరేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తూ వస్తున్నారు. అయితే ఇటీవల అసెంబ్లీ నియోజకవర్గాలలో పార్టీలో జరుగుతున్న గ్రూపు రాజకీయాలతో ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల ప్రొసీడింగ్స్ పై తన నిర్ణయాన్ని ఫైనల్ చేయాలని నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఏడాదికి 70 లక్షలు కేటాయిస్తూ వస్తున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తన కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, స్థానిక అవసరాల



నిమిత్తం నిధులను కేటాయించే పరిస్థితి ఉండేది. అయితే స్థానిక నాయకుల సిఫారసులకు ప్రాధాన్యత ఇస్తూ నియోజక వర్గంలోని కీలకమైన ముఖ్య నాయకులు, మండలాల అధ్యక్షులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ముఖ్యమైన పనులకు నిధులు కేటాయిస్తూ ప్రొసీడింగ్ పత్రాలను ముఖ్య నాయకుల ద్వారా ఇచ్చేవారు. ఈసారి కూడా మొదటగా అలాగే అనుకున్నప్పటికీ, తాజాగా కొన్ని నియోజకవర్గాల్లో బిజెపిలో నెలకొన్న గ్రూపుల నేపథ్యంలో భవిష్యత్తులో తన ద్వారానే ప్రొసీడింగ్ పత్రాలు ఇవ్వాలని నిర్ణయించినట్టు సమాచారం. పార్టీలో గ్రూపు రాజకీయాలకు చెక్ చెప్పేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో బిజెపి బలోపేతం అవుతున్న తరుణంలో పార్టీలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఎంపీ ల్యాడ్ నిధుల కేటాయింపులు, వాటి ఖర్చు అభివృద్ధి నిధుల విషయం మొత్తం ఎంపీ అర్వింద్ పర్యవేక్షణకు సిద్ధమైనట్టు, అదేవిధంగా తన కార్యాలయ సిబ్బందికి సైతం ఆదేశాలిచ్చినట్టు సమాచారం.

# చిన్న మెట్టుపల్లిలో రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రతిష్టాపన

**కరపత్రం కోరుట్ల**



కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు. వారితో పాటు బీజేపీ కోరుట్ల మండలం అధ్యక్షులు పంచరీ విజయ్ కుమార్, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దర్శించుకున్నారు.

# స్వయం ఉపాధికి ఆర్థిక సాయం...

**కరపత్రం ప్రతినిధి బోధన్ జూన్ 05..**



బోధన్ మండలం ఊట్పల్లి గ్రామంలోని రుద్రావత్ అలుక బాయికి స్వయం ఉపాధి నిమిత్తం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయం అందింపజేశారు. వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా గ్రామంలో కిరాణా దుకాణం ఏర్పాటు కొరకు 50000 రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా గురువారం లబ్దిదారురాలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ బాల గంగాధర్, టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, మార్కెట్ కమిటీ ఇంచార్జి చైర్మన్ శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, తదితరులు ఉన్నారు.

# ఇంటి నిర్మాణం కోసం లంచం డిమాండ్

**ఎసిబికి దొరికి పోయిన ఆర్ఐ**

**కరపత్రం ప్రతినిధి నిర్మల్,జూన్5:**

కొత్త ఇంటి నిర్మాణం కోసం అసెస్మెంట్ నెంబర్ కేటాయించడానికి సంబంధిత ఇంటి యజమాని నుండి డబ్బులు డిమాండ్ చేసిన ఆర్ఐ ఎసిబికి దొరికిపోయాడు. ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. నిర్మల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న సంతోష్‌కుమార్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి షోయబులు ఇంటి నిర్మాణం కోసం యజమాని నుండి డబ్బులు డిమాండ్ చేయడంతో సదరు వ్యక్తి ఎసిబిని సంప్రదించాడు. ఈ క్రమంలో కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా వారిద్దరిని ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.6 వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో లంచం అడగడం నేరమని అన్నారు. అరెస్టు చేసిన ఇద్దరిని శుక్రవారం కరీంనగర్ కోర్టు హాజరుపరిస్తామని పేర్కొన్నారు.

## వాహనాలు విస్తృతంగా తనిఖీలు



**గజ్వేల్ జున్ 05,కరపత్రం ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ రైల్వే బ్రిడ్జి, వద్ద సిద్దిపేట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం మేరకు గజ్వేల్ సీఐ మురళీ ఆధ్వర్యంలో గజ్వేల్ ఎస్ఐ జగదీశ్వర్ ట్రాఫిక్ , పోలీసుల సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేస్తూ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్, ఆర్సి, హెల్మెట్ చెకింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు వాహనదారులలో ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ పై ప్రతిరోజు నిర్వహిస్తామని తెలిపారు ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ భీమేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జూన్ 5 కరపత్రం ప్రతినిధి**
నూతన ఆలయ నిర్మాణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం బాలాజీ లేఔట్ లో శ్రీ శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య స్వామివారి ఆశీస్సులు పొందారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. గాజులరామారం బాలాజీ లేఔట్ లో కాలనీవాసుల మానసిక ప్రశాంత కోసం,నూతన దేవాలయం నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేవాలయలలో రాజకీయ, కుల, మత బేధాలు లేకుండా మానసిక మనుగడకు మందిరాలే ముఖ్య మార్గం అన్నారు.. నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చౌదరిగారి బుచ్చి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు అంజన్న, వెంకటేశ్వర్లు, తీర్మాల్, వేణు, కళ్యాణ్, నాగరాజు, ధర్మ, శ్రీధర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం


-మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం ౹ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వినాయక్

**గజ్వేల్ జున్ 05,కరపత్రం ప్రతినిధి**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ కల్పకవనం పార్కులో గజ్వేల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వినాయక్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు, కబడ్డీ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ తో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మానవాళికి పెను భూతంగా మారిన ప్లాస్టిక్ ప్రతి ఒక్కరు సాధ్యమైన అంతవరకు వాడటం మానివేయాలని, మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని కోరారు, ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పవన్ కుమార్, డీ ఆర్ ఓ అర్జున్, బాలేశం,ప్రసాద్, కిషోర్, ఐలయ్య, వాసవి క్లబ్ సభ్యులు గంగిశెట్టి వెంకటేశం, సిద్ది నవీన్,కాశీనాథ్,సిద్దిరాంచంద్రం, గంగిశెట్టి ఉమేష్, కైలాస ప్రశాంత్, సిరిపురం సత్యనారాయణ, విక్రాంత్, బుద్ధ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుంది

-గజ్వేల్ ఏసిపి నరసింహులు-



**గజ్వేల్ జున్ 05 కరపత్రం ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం, తిరుమలపూర్ గ్రామంలో ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుంది ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ ప్రజ్ఞాపూర్ నుండి జగదేవపూర్ మీదుగా భువనగిరి వెళ్లే (హెవీ వెహికల్స్ ) లారీలు, కంటైనర్లు, డీసీఎంల వాహనదారులు ప్రజ్ఞాపూర్/ జగదేవపూర్ ఔటర్ రింగ్ రోడ్ రాజీవ్ రహదారి గౌరారం, ములుగు, నుండి శామీర్ పేట ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా భువనగిరి వెళ్లాలి.ట్రాఫిక్ డైవర్షన్ శుక్రవారం సమయం మధ్యాహ్నం 1:00 నుండి రాత్రి 8 గంటల వరకు హెవీ వెహికల్స్ వాహనదారులు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ నుండి వెళ్లాలని గజ్వేల్ ఏసిపి నరసింహులు ఒకప్రకటనలో తెలిపారు.

# క్రికెట్ మైదానంలోనే వ్యభిచారం

– గుట్టు రట్టు చేసిన మేడ్చల్ ఎస్ఓటి పోలీసులు

**కుత్బుల్లాపూర్, జూన్ 5 కరపత్రం ప్రతినిధి**
క్రికెట్ స్టేడియం మైదానంలో వ్యభిచారం చేపడుతున్న ఓ ముఠాను మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల చేపట్టిన దాడుల్లో ఇద్దరు సెక్స్ వర్కర్లతో పాటు ఇద్దరు విటులను ఒక ఆర్గనైజర్ను మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకొని దుండిగల్ పోలీసు స్టేషన్ కు తరలించారు. పోలీసులకు పట్టుబడ్డ వారిలో అదే పోలీస్ స్టేషన్లో పనిచేసే పెట్రోల్ మొబైల్ డ్రైవర్ సొంత సోదరుడు ఉండగా, ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో పనిచేసే మరో వ్యక్తి కుమారుడితో పాటు ఆర్గనైజర్ దుండిగల్ తాండాలో ఓ దేవాలయ పూజారి కుమారుడు ఉన్నట్లు సమాచారం రావడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. వివరాలలోకి



వెళితే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి దుండిగల్ తండాకు చెందిన ఆర్గనైజర్ శివ నాయక్ (31) తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని ఆలోచనతో ఈజీ మనీ కోసం వ్యభిచారాన్ని ఎంచుకున్నాడు. తెలిసిన వారి ద్వారా నో లేక ఆన్లైన్ ద్వారానో ఇతర ప్రాంతాల నుంచి యువతులను తీసుకువచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. అయితే బుధవారం రాత్రి ఆన్లైన్లో సెక్స్ వర్కర్లకు డబ్బులు చెల్లించి బుక్ చేసిన శివ నాయక్, గండి మైసమ్మ ప్రాంతానికి చెందిన ఇద్దరు విటులు మనోజ్, వంశీలకు సెక్స్ వర్కర్లను అప్పగించారు. వీరు గండిమైసమ్మలోని క్రికెట్ స్టేడియం మైదానంలో వ్యభిచారం చేస్తుండగా మేడ్చల్ ఎస్వోటీ పోలీసులు వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి 6 కండోమ్ ప్యాకెట్లతో పాటు, 6 సెల్ ఫోన్లు 500 రూపాయల నగదు తో పాటు ఆన్లైన్ ట్రాన్స్ఫర్ వివరాలను సేకరించారు. అనంతరం వారిని దుండిగల్ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసుకొని దుండిగల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఓటీ పోలీసులు తెలిపారు...

# కుత్బుల్లాపూర్ లో మధుర మీనాక్షి అమ్మవారి ఆలయం ఉండడం మనందరి అదృష్టం

: బిఆర్ ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**మధుర మీనాక్షి అమ్మవారి దయ ఉంటే మనం అనుకున్నవన్నీ జరుగుతాయని బిఆర్ ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు.**
గురువారం 128 – చింతల్ డివిజన్ రొడా మేస్త్రి నగర్ లోని వీరభద్ర స్వామి మందిరంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ మధుర మీనాక్షి అమ్మవారి బోనాల పండుగ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మధుర మీనాక్షి అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని కేపీ వివేకానంద్ అన్నారు. హైదరాబాద్ నగరంలోని మరే ప్రాంతంలో లేని విధంగా



ఏకైక మీనాక్షి అమ్మవారి దేవాలయం ఉండడం, ఆ దేవాలయం మన కుత్బుల్లాపూర్ లో ఉండటం మనందరి అదృష్టంగా భావించాలన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే కి పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు మక్సూద్ అలీ, బస్వ



రాజు, ప్రభాకర్ గుప్తా, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, చెట్ల వెంకటేష్, మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, బోయిని మహేష్, ఆంజనేయులు, గోవర్ధన్ రెడ్డి, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సాయి బాబా, సురేష్, జునైద్, ప్రసాద్, వాహీద్, ఆసిఫ్, గౌస్, ఆలయ కమిటీ సభ్యులు రాజు, కృష్ణ, అంజి, మర స్వామి, కుమార్, సురేష్, స్వామరాజ్, నవీన్, ఆనంద్, మురుగేష్, వీరేశం తదితరులు పాల్గొన్నారు...

# వాట్సాప్ వైద్యం..! ప్రభుత్వ డాక్టర్ల నిర్లక్ష్యంతో చిన్నారుల ప్రాణాలకు ముప్పు

– కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో షాకింగ్ ఘటన

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
జిల్లా ప్రభుత్వ పెద్ద దవాఖానాలో ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్య ధోరణి మరోసారి వెలుగులోకి వచ్చింది. హాస్పిటల్లో డ్యూటీపై ఉండాల్సిన డాక్టర్లు, ప్రత్యక్షంగా హాజరుకాకుండా వాట్సాప్ ద్వారా వైద్యం నిర్వహిస్తున్న దృశ్యం ప్రజలను షాక్కు గురిచేసింది.శిశువార్డులో గంటల తరబడి వేచి చూసిన తల్లిదండ్రులు, చివరకు ఓ వ్యక్తిని డాక్టర్ అనుకుని చూపించుకోగా, అతను "వాస్తవానికి డాక్టర్ బయట ఉన్నారు, వాట్సాప్లో రోగి వివరాలు పంపి, అతని



సూచనలతోనే మందులు రాస్తున్నాను" అని తెలిపినట్లు వారు వివరించారు. బాధ్యత ఎవరిది..? చిన్నారుల ఆరోగ్యంలో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది..? అనే ప్రశ్నపై తల్లిదండ్రులు ఆగ్రహంతో స్పందించారు. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ దవాఖానాలో కాకుండా ప్రైవేట్ హాస్పిటల్లలో సేవలందించడం కరెక్టా..? అంటూ ప్రజలు నిలదీస్తున్నారు. పి.ఆర్.ఓ కార్యాలయం స్పందించదా? రోగుల కుటుంబ సభ్యులు పి.ఆర్.ఓ కార్యాలయానికి పలు సార్లు ఫోన్ చేసినా, ఎటువంటి స్పందన రాలేదని తీవ్రంగా విసిగిపోయారు. ఇలాంటివి ఇదివరకూ కూడా జరిగినట్లు ఆరోపిస్తున్నారు. పేదల ప్రాణాలతో ఆటలాడే వైద్యులపై చర్యలు తీసుకోవాలి! ప్రభుత్వ ఆసుపత్రులు పేదల ఆసరాగా ఉండాలి కానీ, ఇలాంటివి ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. బాధితులు ఇలాంటి నిర్లక్ష్య వైద్యులను శాశ్వతంగా తొలగించి, చట్టరీత్య శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

# మాజీ మంత్రి అంబటి రాంబాబు పై కేసు నమోదు

**ఆంధ్రప్రదేశ్ కరపత్రం ప్రతినిధి జూన్5**
జూన్ 05 మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు,మరోసారి రెచ్చిపోయారు. పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. 'నీ అంతు చూస్తాను' అంటూ పరుషపదజాలంతో విరుచుకుపడ్డారు. అంబటి రాంబాబుకు పోలీసు అధికారి అదేస్థాయిలో కౌంటర్ ఇచ్చారు. జిల్లాలో బుధవారం వైసీపీ వెన్ను పోటు దినం కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో వెన్నుపోటు దినం కార్యక్రమానికి బయలుదేరిన అంబటిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన రెచ్చిపోయి ప్రవర్తించారు. అంబటి రాంబాబు, పోలీసు అధికారి నరహరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. నడిరోడ్డుపై ఇరువురి ఘర్షణ చూసిన జనం షాక్ అయ్యారు. నేటితో కూటమి ప్రభుత్వం




ఏడాది పూర్తి అయిన సందర్భంగా వైసీపీ నిరస నలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో వైసీపీ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి తన ఇంటి వద్ద నుంచి కలెక్టర్ కార్యాలయం వద్దకు ర్యాలీగా బయలుదేరారు అంబటి. మార్గ మధ్యలోనే మాజీ మంత్రిని పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీగా వెళ్లేందుకు వీలులేదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులపై అంబటి తీవ్రస్థాయిలో రెచ్చిపోయారు. ఈ క్రమంలోనే తమ విధులకు ఆటంకం కలిగించారని అభియోగం మేరకు పట్టాభిపురం పోలీస్ స్టేషన్లోగురువారం మాజీ మంత్రి అంబటి రాంబాబు తో సహా కొంతమంది వైసీపీ నేతలపై బిఎన్ఎస్ యాక్ట్ సెక్షన్ 353 కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

# ట్రంప్ సంచలన నిర్ణయం.. హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై నిషేధం!

**హార్వర్డ్ జూన్5 కరపత్రం ప్రతినిధి**
హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై ట్రంప్ సర్కార్ నిషేధాజ్ఞలు జాతీయ భద్రతే ప్రధాన కారణమన్న వైట్‌హౌస్ ప్రస్తుత అంతర్జాతీయ విద్యార్థుల వీసాల రద్దుకు కూడా ఆదేశాలు ఈ నిషేధంపై ఇంకా అధికారికంగా స్పందించని హార్వర్డ్ ట్రంప్ చర్యపై విద్యా, దౌత్య వర్గాల్లో తీవ్ర ఆందోళన అమెరికా ఉన్నత విద్యా విధానంలో భారీ మార్పుగా విశ్లేషణ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకునేందుకు విదేశీ విద్యార్థులు అమెరికాలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తూ బుధవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై ఆయన సంతకం చేశారు. ఈ చర్య ట్రంప్ ప్రభుత్వానికి, హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. అంతేకాకుండా ఇప్పటికే హార్వర్డ్‌తో




సంబంధం ఉన్న అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసే ప్రక్రియను ప్రారంభించే అధికారాన్ని ఈ ఉత్తర్వు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోకు కట్టబెట్టింది. ఇది అమెరికా ఉన్నత విద్యా విధానంలో, అంతర్జాతీయ విద్యార్థుల రాకపోకల విషయంలో ఒక కీలక మార్పుగా పరిగణిస్తున్నారు. క్యాంపస్‌లో యూదు వ్యతిరేకత (యాంటీసెమిటిజం), పౌర హక్కుల ఉల్లంఘనల ఆరోపణల నేపథ్యంలో, విదేశీ విద్యార్థులను చేర్చుకునే హార్వర్డ్ హక్కును రద్దు చేయడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ చేసిన ప్రయత్నాలను ఒక ఫెడరల్ న్యాయమూర్తి కొద్ది వారాల క్రితమే ఇంజంక్షన్ ద్వారా నిరోధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త ఉత్తర్వు వెలువడింది. ఈ కార్యనిర్వాహక ఉత్తర్వుకు మద్దతుగా వైట్ హౌస్ విడుదల చేసిన ప్రకటనలో పలు అంశాలను ప్రస్తావించారు. క్యాంపస్‌లో నెలకొన్న యూదు వ్యతిరేకత, విశ్వవిద్యాలయం వైవిధ్యం, సమానత్వం, చేరిక (Diversity, Equity, and Inclusion– డీఈఐ) కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం, పెరుగుతున్న క్యాంపస్ క్రైమ్ రేట్లు, ఫెడరల్ రికార్డుల అభ్యర్థనలకు హార్వర్డ్ అనుగుణంగా వ్యవహరించకపోవడం వంటి కారణాలను అందులో పేర్కొన్నారు. ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలోని 12 దేశా